



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 24 ఏప్రిల్ 2025 - పేజీలు 8




# కల్తీ... కల్తీ.. కల్తీ...
# ఎటు చూసినా కల్తీ..!!



నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఆహార పదార్థాలలో కల్తీ రాజ్యమేలుతోంది. కల్తీ వ్యవహారాలు సాగుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. దీనికి తగ్గట్లు ప్రజలు సురక్షిత మైన ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కల్తీ ఆహారం పట్ల ఎంతో అప్రమత్తం గా ఉండాలి ప్రజలు నకిలీ ఆహార పదార్థాల బారిన పడకుండా కల్తీ ఆహారాపదార్థాలను ఎలా గుర్తించాలో కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మార్కెట్‌లో మనకు లభ్య మయ్యే చాలా రకాల వస్తువులలో కల్తీ కలుస్తోందన్న విషయం

మిగతా 3వ పేజీలో

- అన్నీ కల్తీ.. అప్రమత్తమే ఆయుధం
- నకిలీ ఏది అసలేది తెలుసుకోవడం కష్టమే
- ఆరోగ్యాన్ని హరిస్తున్న కల్తీ పదార్థాలపై నిఘా ఏది ?
- గాలి, నీరు కూడా కల్తీనే





కల్తీ... కల్తీ... కల్తీ... ఎటు చూసినా కల్తి గాలి కల్తీ, నీరు కల్తీ, పాలు కల్తీ, తినే తిండి కల్తీ, ఉప్పు పప్పు కల్తీ... నెయ్యి కల్తీ, పళ్ళ లో కల్తీ కూరాగాయలలో కల్తీ, అసలు కల్తీకి కాదేది అనర్హం అన్న చందాన సర్వం కల్తీ చేసేస్తూ ప్రజాల ప్రణాలను హరిస్తేస్తున్నారు కల్తీ బాబులు. అసలు ఇందులో ఏది అసలు ఏది నకిలీ అన్నదే పెద్ద ప్రశ్న? అసలు ప్రకృతిని ఎలాగో కల్తీ చేసేశారు మానవుడు. అయితే సృష్టిలో కల్తీ లేనిది ఒక్క తల్లి పాలలోనే అంటే అతిశయోక్తి కాదు. ఇది నిజం. అని నమ్మక తప్పదు. తల్లిప్రేమలో నాన్న ప్రేమలో కల్తీ ఉండదు. ప్రియుడి ప్రేమలో ప్రియురాలి ప్రేమలో కల్తీ ఉండచ్చు. ఇలాంటి తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజానీకం అప్రమత్తం ఎంతో ఆవశ్యం...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో





## 10 పరీరిక్షా ఫలితాలలో 4వ స్థానంలో
# గుంటూరు జిల్లా

### డిఈఓ సి.వి.రేణుకకు ఘన సన్మానం

**గుంటూరు మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గుంటూరు జిల్లా 4వ స్థానం సాధించడం పట్ల గుంటూరు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు, గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుకను వారి కార్యాలయములో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా సంఘ నాయకులు ఎ. తిరుమలేష్, శంకరరాజు మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిడులకు తావు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించారని, విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించారని, విద్యార్థులకు కూడా ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారని, ఉన్నాతాధికారుల సహాకారంతో ఉన్నత పాఠశాలల్లో

మిగతా 3వ పేజీలో



పెదకాకాని జిల్లా పరిషత్ హై స్కూల్ - షేక్.రిజ్వానా - 591,
పఠాన్ మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్592/600,
తాడికొండ ఏపీ ఆర్ ఎస్ స్కూల్
జిల్లా పరిషత్ హై స్కూల్ ఎస్ జె ముడి మద్దినేని మనోజ్ఞ
591/600, ఎస్ డి ఐ ఎం జి హెచ్ ఎస్ కొత్తపేట 591/600
షేక్ ఉస్నే జహ

# టెన్త్ ఫలితాల్లో మెరిసిన పల్నాడు జిల్లా

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారు 2025 మార్చిలో జరిగిన టెన్త్ పరీక్ష ఫలితాలను విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేశారు పెన్నడూ లేనివిధంగా పల్నాడు జిల్లాలో మంచి ఫలితాలు రావడం విద్యార్థుల్లోనూ, అధికారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. 2025 మార్చిలో 25,382 మంది విద్యార్థులు పరీక్షల రాయిగా వారిలో 21,358 మంది విద్యార్థులు తీర్ణులై 84.15 శాతం ఫలితాలు సాధించినట్లు విద్యాశాఖ అధికారి వెల్లడించారు. 12,720 మంది బాలురు 12,662, బాలికలు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 10,353 మంది బాలురు,11,005 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. బాలుర కన్నా బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత పొందారు. బాలుర ఉత్తీర్ణత 81.39 శాతం కాగా, బాలికలు, 86.19 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు.. జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే 11 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జిల్లా ప్రతిభను ఇనుమడింపజేశారు. గత ఏడాది కంటే ఫలితాల్లో టాప్ స్థానంలో నిలిచారు. ప్రథమ శ్రేణిలో కూడా ఎక్కువ మంది విద్యార్థులు పాసై జిల్లా ప్రతిభను చాటారు.వీరి విజయం వెనుక కఠిన శ్రమ, గురువుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంత ఉంది. జిల్లా స్థాయిలో టాప్ రేంజ్ లో మార్పులు సాధించిన విద్యార్థుల వివరాలను కూడా అధికారులు వెల్లడించారు. మార్కులతో సహా వివరాలు ఇలా ఉన్నాయి.

- గ్రామాల్లో వెలిగిన ఆణిముత్యాలు
- పల్నాడు జిల్లాలో అద్భుత ఫలితాలు
- ఉన్న వనరులను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు
- ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్ విద్యార్థిని 598/600 మార్కులు సాధన
- 84.15 శాతం ఉత్తీర్ణత







## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**ఇద్దరికీ 587 మార్కులు - ఒకరికి 586 మార్కులు**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు పోటీ పడుతూ మార్కులు సాధించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆంధ్ర ప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ రామకృష్ణాపురం విద్యార్థి ఎం సాయి శ్రీ చరణ్ 587 మార్కులు, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మాదల విద్యార్థిని మల్లాది అమూల్య 587 మార్కులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచారు, జిల్లా పరిషత్ హై స్కూల్ బృగుబండ విద్యార్థిని పి.కుసుమ వెంకట హరిప్రియ 586 మార్కులు సాధించి రెండవ స్థానం సాధించగా సత్తెనపల్లి జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని సమరీన్ 582 మార్కులతో మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో మూడో స్థానం సాధించింది. మండలం నుండి 1217 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 912 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు 302 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. పదిమంది విద్యార్థులు గైర్హాజరయ్యార కాగా. 74.94% విద్యార్థులు పాసయ్యారు.

## టెన్త్‌లో హర్షిక లహరి మండలం ఫస్ట్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని టిప్పర్ల బజార్ నారాయణ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలకు చెందిన కె హర్షిక లహరి 600 మార్పులకు గాను 596 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ కె ప్రసన్న ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఎస్ఎస్సీ ఫలితాలు విడుదల చేసింది. స్థానిక నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసన్నాంజనేయులు మాట్లాడారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు అందరూ పాసై నూరు శాతం ఫలితాలు సాధించారన్నారు. ఐదు మంది విద్యార్థులు 580 కు పైగా మార్కులు, 11 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు, 25 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి హెడ్ సింహాద్రి, ఏజీఎం బి రమేష్ రెడ్డి, కోఆర్డినేటర్ జే శశిధర్, డీన్ మాధవరావు, ఎస్ఎస్సీ ఇన్చార్జి రామయ్య, ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో యనమదల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల హవా





**గుంటూరు, మేజర్ న్యూస్ :** బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో, ప్రత్తిపాడు మండల యనమదల గ్రామ జిల్లా పరిషత్ విద్యార్థులు గుంజి స్వర్ణ దీక్ష 585 మార్కులు, దొంతా గాయత్రి 583 మార్కులుతో ప్రత్తిపాడు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో తమ విద్యార్థులు మొదటి, రెండవ స్థానల్ని. కైవసం చేసుకున్నారు. మొత్తం, 107 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా, 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 95% ఉత్తీర్ణత నమోదయింది. వీరిలో 20 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని , విద్యార్థులను పాఠశాల చైర్మన్ రావినూతల చౌదరి బాబు, ప్రధానో పాధ్యాయులు మదమంచి నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం, కమిటీ సభ్యులు అభినందించారు.

## హాసినికి ఎమ్మెల్యే నసీర్ అభినందనలు

**పది ఫలితాలలో 598 మార్కులతో సత్తా చాటిన విద్యార్థిని**

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన పల్లపోతు హాసినిని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అభినం దించారు. మంగళవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 598 మార్కులతో హాసిని సత్తా చాటింది. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో విద్యార్థిని హాసినిని ఎమ్మెల్యే అభినందించారు. హాసిని పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటి గుంటూరు తూర్పు నియోజకవర్గానికి ఖ్యాతి తీసుకొచ్చిందని ఎమ్మెల్యే నసీర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె చదువులకు ఎలాంటి సాయం కావాలన్నా అందిస్తానని భరోసా ఇచ్చారు.

# చెత్తకి సంబంధించి కచ్చితమైన డేటా అప్ డేట్ చేయకపోతే సహించేది లేదు

**చేబ్రోలు సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌ను పరిశీలించిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి**



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** తడి చెత్తని, పొడి చెత్తని వేరు చేసి తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు, పొడి చెత్తలో వేరు చేయగా వచ్చిన రీ సైకిలిబుల్స్ అయినటువంటి ప్లాస్టిక్, గ్లాస్, పేపర్ లాంటి వాటి విషయంలో వేయింగ్ అనేది తప్పనిసరిగా ఉండాలని అలాగే పి ఆర్ లో కచ్చితమైన డేటా అప్ డేట్ చేయాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ తెలిపారు.. బుధవారం చేబ్రోలు మండలంలోని చేబ్రోలు గ్రామపంచాయతీలో ఉన్న చెత్త నుండి సంపద సృష్టి కేంద్రం షెడ్ నీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ పరిశీలించారు..ఈ సందర్భంగా పట్టాభి రామ్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కోరిక మేరకు ఈ గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను సందర్శించి పరిశీలించడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీలో చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుందనేది పరిశీలించటంతో పాటు సేకరించిన చెత్తను ఏ విధంగా ప్రాసెస్ చేస్తున్నారు. తడి చెత్తను ఏ విధంగా కంపోస్ట్ గా మారుస్తున్నారు. పొడి చెత్త నుండి వచ్చే ప్లాస్టిక్ గాని గ్లాస్ గాని క్లాత్ గాని ఇలా అనేక రీసైకిల్ చేయదగినవి ఏవైతే ఉన్నాయో వాటిని ఏ విధంగా వేరు చేస్తున్నారని , పరిశీలించడం జరిగిందని అన్నారు. వేయి%శీ%గ్ చెక్ చేసే విషయంలో గానీ ,కలెక్ట్ చేసిన చెత్త ను ప్రతి రోజు పంచాయతీరాజ్ శాఖలో ఆన్లైన్ సిస్టం ద్వారా " పిఆర్ వన్ "యాప్ లో అప్లోడ్ చేసే విషయంలో కానీ కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయని వాటి గురించి అధికారులను ప్రశ్నించి, హెచ్చరించడం జరిగిందని చెప్పారు. ఇకమీదట చెత్త నుండి సంపద సృష్టి చేసేందుకు జరిగేటటువంటి కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో వాటి మీద మరింత శ్రద్ధ వహించాలని డేటా ఎంటర్ చేసే విషయంలో నిజాయితీ గా తూకం వేసి ఎంత చెత్త సేకరణ జరుగుతుంది, సెగ్రిగేషన్ ఏ విధంగా జరుగుతుంది అనే అంశాలకు సంబంధించిన డేటా పక్కాగా ఉండాలని అధికారులను హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రకటించి చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించి చైతన్యవంతుల్ని చేయాలని మండలంలోని 13 గ్రామ పంచాయతీలోని పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి సూచించడం జరిగిందని అన్నారు. మండలంలో జరుగుతున్న డంపింగ్ ఏదైతే ఉందో దానికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని , అలాగే డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్త తగల బెట్టడం వలన వస్తున్న పొగ ఇతర కాలుష్యం వల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని కాబట్టి వెంటనే దానికి కూడా అడ్డుకట్ట వేయాలని సూచించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పట్టణాల్లో వదిలి వెల్లిన దాదాపు 85 లక్షల టన్నుల పేరుకుపోయిన చెత్తను ఏ విధంగా క్లియర్ చేస్తున్నామో , అదేవిధంగా గ్రామాల్లో కూడా చెత్త పేరుకుపోయి ఉందనీ త్వరలోనే ఆ చెత్తని కూడా డ్రోన్ల ద్వారా గుర్తించి , క్లియర్ చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించడం జరిగిందని తెలిపారు. కావున వీటన్నింటిపై కూడా స్వచ్ఛందర కార్పొరేషన్ ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తుందని అన్నారు. రేపు జరగబోయే జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొంటారని , ఆ కార్యక్రమంలో ఆయనతో అనేకమైన విషయాలు చర్చించి గ్రామాలలో కూడా స్వచ్ఛతను పెంచేందుకు ప్రత్యేకమైన శ్రద్ధను పెట్టడం జరుగుతుందని అన్నారు. రాబోయే నాలుగు ఐదు నెలలలో గ్రామాలలో చెత్త స్వాగతం పలికే పరిస్థితిని పూర్తిగా మార్చటానికి స్వచ్ఛ ఆంధ్ర తరపున కృషి చేస్తామని పట్టాభి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ ఎంపీడీవో ఏ ఉమాదేవి, ఈవో పిఆర్అండ్ ఆర్‌డిటి ఉషారాణి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ పి శ్రీనివాసరావు , పి ఆర్ ఏ ఈ ఎస్ కె.ఫిరోజ్ లాల్, వెలుగు ఏపీఎం శ్రీలక్ష్మి , ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, తెదేపా మండల అధ్యక్షులు వెంకట రామరాజు, జనసేన మండల అధ్యక్షులు చందు శ్రీరాములు, మండలంలోని తెదేపా సీనియర్ నాయకులు కార్యకర్తలు, స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ జి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాసరావు మండలంలోని అందరూ ఇతర పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తకు ఎమ్మెల్యే నసీర్ కొండంత అండ

- యాక్సిడెంట్‌లో చేయి కోల్పోయిన టీడీపీ కార్యకర్త బాలశౌరి
- కార్యకర్తల నిధి ద్వారా రూ.3 లక్షలు మంజూరు చేయించి ఎమ్మెల్యే
- ప్రతి క్షణం కార్యకర్త కుటుంబానికి భరోసాగా నిలిచిన నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పార్టీ జెండాను భుజాన మోసిన కార్యకర్త కొండంత కష్టమొస్తే ఎమ్మెల్యే నసీర్ నేనున్నానంటూ గుండెల్లో పెట్టుకుని అండగా నిలిచారు. ఆ కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిలా కంటికి రెప్పలా కాపాడారు. ప్రతిపక్షంలో ఉనప్పుడు కార్యకర్తకు ప్రమాదం జరిగితే ప్రతి క్షణం ఆ కుటుంబానికి ఆత్మస్థైర్యం కల్పించిన ఎమ్మెల్యే నసీర్ .. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక భరోసా కల్పించి నాయకుడంటే నమ్మకమని నిరూపించారు. గుంటూరు తూర్పు నియోజకర్గానికి చెందిన చల్లా బాలశౌలి 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తున్నారు. మొదటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. 2023 ఆగస్టు నెలలో చల్లా బౌలశౌరికి యాక్సిడెంట్ కావడంతో ఎడమ చేయి కోల్పోయారు. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే నసీర్ హాస్పిటల్ వారితో మాట్లాడి బాలశౌరి కుటుంబానికి అండగా నిలిచారు. ఎప్పటికప్పుడు బాలశౌరి యోగక్షేమాలు తెలుసుకుంటూనే ఉన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు వద్దకు బాలశౌరి విషయాన్ని తీసుకెళ్లి కార్యకర్తల సహాయ నిధి కోసం ప్రయత్నించారు. ఈ క్రమంలో బాలశౌరికి రూ.3 లక్షల కార్యకర్తల నిధి మంజూరయ్యాయి. ఈ నగదును బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బాలశౌరికి ఎమ్మెల్యే నసీర్ అందించారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి అని, వారిని కాపాడుకోవడం మా బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి క్షణం తమ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచిన ఎమ్మెల్యే నసీర్, ఆర్థిక సాయం అందించిన సీఎం చంద్రబాబు నాయుడుకు బాలశౌరి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి నాయకులే వారధి : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నాయకులు వారధి అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల కాలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను దగ్గరకు చేరుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో గుంతల రోడ్లు, కదలని మురుగు కాలవలు, ప్రతి చోటా దర్శనమిచ్చేవని తెలిపారు. కూటమి అధికారం చేపట్టిన వెంటనే ప్రణాళిక ప్రకారం ప్రతి కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వివరించారు. కార్పొరేటర్లు ఆయా ప్రాంతాలలోని కమ్యూనిటీ హాల్స్, మురుగునీటి కాలువలు, రోడ్లు వంటి సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రతినిత్యం వారికి అందుబాటులో ఉండాలని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్‌ల కోసం కసరత్తు.. త్వరలో దరఖాస్తులు స్వీకరణ

## మంత్రివర్గ ఉప సంఘం భేటీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వడానికి సిద్ధమవుతోంది. దాదాపు 6 లక్షల కొత్త దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నారు, దీనివల్ల నెలకు రూ.250 కోట్ల అదనపు భారం పడుతుంది. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను, దివ్యాంగుల బోగస్ సర్టిఫికెట్లను పరిశీలించి అర్హులకు పింఛన్లు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్పౌజ్ పింఛను డిసెంబర్ 2023 నుండి అమలు చేస్తున్నారు, మేలో దరఖాస్తులు స్వీకరించి జూన్ నుండి పింఛను అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పింఛన్‌లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త పింఛన్లను జులైలో ఇవ్వడానికి సిద్ధమవుతోందని తెలుస్తోంది.. మంత్రివర్గ ఉపసంఘం దీని గురించి సమావేశం నిర్వహించింది. అయితే ఈ వారంలో కొత్త పింఛన్ల అంశంపై మరోసారి కలిసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని చెబుతున్నారు. ఆ తర్వాత ఏపీ ప్రభుత్వం పింఛన్ల అంశంపై నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా దాదాపు 6 లక్షల దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం 63.32 లక్షల మందికి పింఛన్ల కోసం రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కొత్త పింఛన్ల వల్ల నెలకు రూ.250 కోట్ల అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. జులైలో దరఖాస్తులు స్వీకరించి..



ఆగస్టు నుంచి పింఛన్‌లు ఇచ్చే అవకాశం ఉంది అంటున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నికల సమయానికి 2.3 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తోంది. ఎంతోమంది అర్హులైనా వారికి పింఛన్లు ఇవ్వలేదని.. అలాగే కొందరు అనర్హులను కూడా అర్హులుగా చేర్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు వారందరి నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పింఛన్ల కోసం చాలా బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చారని.. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.30 వేల వరకు వసూలు చేశారనే విమర్శలు వచ్చాయి. అందుకే ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్త పింఛన్లు ఇచ్చే ముందు వాటిని మళ్లీ పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించిందని.. దీని కోసం ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసి తనిఖీ చేస్తున్నారు. అందుకే ప్రభుత్వం అన్ని ఎన్టీఆర్ భరోసా పథకం దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.. అర్హులైన వారందరికీ పింఛను అందించడమే తమ లక్ష్యం అని చెబుతోంది. భర్త చనిపోతే భార్యకు వెంటనే పింఛను (స్పౌజ్ పింఛను) ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. 2023 డిసెంబరు 1 నుంచి స్పౌజ్ పింఛను ఇవ్వాలని నిర్ణయించారు. మేలో దరఖాస్తులు తీసుకుని జూన్ 1 నుంచి పింఛను అందిస్తారు. ఈ కేటగిరీలో 89,778 మంది అర్హులు ఉంటారని భావిస్తున్నారు. కొత్త పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు చాలామంది ఎదురు చూస్తున్నారు. దీనిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. జులై నుంచి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించే అవకాశం ఉంది.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. వాస్తవానికి ఏపీ ప్రభుత్వం జనవరిలో కొత్త పింఛన్‌ల కోసం దరఖాస్తుల్ని స్వీకరించాలని భావించింది.. కానీ కొన్ని కారణాలతో సాధ్యపడలేదు. దివ్యాంగుల కోటాలో పింఛన్‌లను తనిఖీ చేస్తుండటంతో కొత్త పింఛన్ల విషయంలో కొంత మేరకు జాప్యం జరిగింది.

# కల్తీ... కల్తీ... కల్తీ... ఎటు చూసినా కల్తీ..!!

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అందులోనూ అది పండ్లు కావచ్చు ,పప్పు దినుసులు కావచ్చు. గోధుమలు, మసాలాలు, పాలు, కూరాగాయలలో రక రకాల రసాయనాలు వాడుతూ వాటిని రూపొందిస్తున్నారు. కల్తీ చేసిన ఆహార పదార్థాలు తినడం వల్ల చాలా ప్రామాదం అని దానివల్ల తీవ్ర నష్టం కలుగుతుందని నిపుణులు స్పష్టం చేసారు. కల్తీ చేసిన పదార్థాలను మనం తెలిసో తెలియకో తింటే వాంతులు. లివర్ కిడ్నీ, ఉదర సంబంధిత రోగాలు, వస్తే తీవ్ర ప్రభావం ఉటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ మంది వ్యాపారం ఆహార పదార్థాలలో కల్తీ చేసేటప్పుడు అసలుకి, నకిలీకి, తేడా తెలియనీ పదార్థాలను కలుపుతుంటారు. ఇలాంటి సమస్యనుండి రక్షణ పొందాలంటే అసలు నకిలీ వస్తువులను గుర్తించాలి. వాటిని గురించి తెలుసుకోవడం అత్యవసరం. ప్రజలు నిత్యం వాడే కొన్ని పదార్థాల గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం. పదార్థాల్లో కల్తీ ఉంటే ఎలా తెలుసుకోవాలో చూద్దాం.

**కల్తీ పాలను ఎలాగుర్తించాలి?**

పాలలో కేవలం నీళ్ళు మాత్రమే కలవడం లేదు. పాలను చిక్కగా చేసేందుకు దీనిలో డిటర్జెంట్,లేదా సింథటిక్,పాలు గుర్తించాలంటే 1/2 కప్పులో తక్కువ నీళ్ళు కలపండి. ఇందులో నురుగు వచ్చిందంటే ఇందులో డిటర్జెంట్ కలిపి నట్లే. సింథటిక్ పాలు గుర్తించాలంటే పాలను వెళ్ళ మధ్యలో రాయడం ద్వారా అది సబ్బు లాగా కనిపిస్తుంది. అలా పాల కల్తీని గుర్తించవచ్చు. మరీ క్రుత్రిమ పాల వ్యాపారంలో కొత్త కొత్త పద్దతులు అవలం బిస్తున్నారు. వ్యవసాయం లో వాడే ఉరియాఎరువులు, ఫెవికాల్ కలిపి పాల కల్తీకి పాల్పడుతున్నారు.

**పసుపు కల్తీ ఇలా గుర్తించవచ్చు..**

ఒక గ్లాసు నీరు తీసుకోండి. అందులో కొంచం పసుపు పొడి కలపండి ఒక వేళనీటి రంగు పసుపు రంగులోకి మారుతుంది. పసుపు గ్లాసు కింది భాగానికి చేరుకుతుంది. కల్తీ ఉన్న పసుపు రంగు నీటిలోకి మారుతుంది. ఆనీళ్ళు పసుపు పచ్చరంగులో ఉంటుందని గుర్తించండి.

**కల్తీ పండ్లను ఇలా పసి కట్టండి..**

పండ్లు, కూరగాయలలో అన్నిటికన్నా ఎక్కువ కల్తీ జరుగుతుంది. ముఖ్యంగా మనం తినే యాపిల్ పండు బాగా మెరుస్తూ ఉంటుంది. అలా మెరిసేందుకు మైనం లేదా ఇతర వేజిలేన్రసయనాలు రాయడం వల్ల ఇదినిజమో కాదో తెలుసు కోడానికి మీ వద్ద ఉన్న చాకును మెల్లగా దించండి. గట్టిగా ఉంటె చాకు త్వరగా దిగదు అంతకు ముందే అప్పటికే కొన్ని రకాల వేజిలేన్ మైనం రాయడం వల్ల మెత్తగా ఉండడం వల్ల చాకు త్వరగా దిగుతుంది.

**నకిలీ నల్ల మిరియాలు...**

మనం తీసుకునే ఆహారం లో ముఖ్యమైన దినుసులలో ముఖ్య మైనవి మిరియాలు లేదా నల్ల మిరియాలు అంటారు. దీనిని కల్తీ కోవలోకి చేర్చిన ఘనత మనవాళ్ళదే. నకిలీ నల్ల మిరియాల ను ఎలా గుర్తించాలి ముఖ్యంగా పోప్పాయి పండులోని గింజలు నల్ల మిరియాలలో కలపడం వల్ల అసలు మిరియాలు నకిలీ మిరియాలకు తేడా తెలియదు. అసలు నకిలీ మిరియాల లో ఉన్న తేడా గుర్తించాలంటే. ఒక గ్లాసులో నీళ్ళు తీసుకుని అందులో నల్ల మిరియాలు వేయండి. 3,లేదా 4 నిమిషాల తరువాత పోప్పాయి గింజలు తేలిపోతాయి. అన్ని నల్ల మిరియాలు అయితే గ్లాసు అడుగున ఉంటాయి.

**నకిలీ నెయ్యిని గుర్తించడం ఎలా?**

కల్తీ లేని నెయ్యి సహజంగా పూస పూస గా ఉంటుంది. మంచి సువాసన వస్తూ ఉంటుంది. దీనిని కల్తి చేసేందుకు బంగాళా దుంప పేస్ట్,లేదా అరారోట్ లేదా రీ ఫైండ్ నూనె డాల్డా ను కలిపి నెయ్యిగా అమ్ముతూ ఉంటారు. ఇటీవలి కాలం లో జంతువుల కలేబరాల నుండి సైతం తీసిన నేతిని కల్తి చేసి మార్కెట్లో అమ్ముతున్నట్లు తెలుస్తోంది. కాగా స్వచ్ఛమైన అవ్వునేయ్యి లేదా కల్తీ నెయ్యి ని గుర్తించాలంటే నెయ్యిలో అయుదిన్ సొల్యూషన్ కలపండి. దీనిరంగు నీలి రంగులోకి మారుతుంది అందులో గంజి పొడి కలిపి నట్లుగా తెలుస్తుంది.

**నకిలీ కారం గుర్తించడం ఎలా?**

అసలైన ఎర్రటి కారం గుర్తించాలంటే ఒక గ్లాసు నీళ్ళలో మిర్చి పొడిని కలపండి. ఎర్రటి మిర్చి పౌడర్ నీటిలో తేలితే అది నకిలీది కాదని. ఒకవేళ నీలాలో మునిగి పోతే ఆ మిర్చి పొడి కల్తీది నకిలీదిగా భావించాలి.

**నకిలీ ఇంగువను గుర్తించడం ఎలా..**

నకిలీ ఇంగువకూడా నకిలీ నెయ్యి నూనె వేడిలో వేసినప్పుడు కొంత ఎర్రగా మారుతుంది. అది నకిలీ ఇంగువగాచెప్పవచ్చు. మరో పద్దతిలో ఇంగువను కాల్చినప్పుడుఅంటుకుంటుంది. నిప్పుత్వరగాఅంటుక ంటుంది. అది నకికీది కాదనిఆర్థం. నకిలీ ఇంగువ అంటుకోదు. ఈ విధంగా నకిలీ అసిలీ ఇంగువను ఆర్థం చేసుకోవచ్చు.

**అసలైన కోవా ఇది..**

హిందీలో దీనిని మావా అని అంటారు అంటే మనం స్వీట్స్ లో వాడే కోవా,కలాకండ్, రసగుల్లా,గులాబ్ జాం,కోవా కజ్జి కాయి వంటి వి తయారు చేసేందుకు వాడతారు. కోవాలో అసిలి నకిలీ కివా ఎదో గుర్తించడం కష్టం. అసలు కోవా తెల్లగా ఉంటుందని. మరోరకం కోవా కొంచం పసుపు పచ్చటి రంగులో ఉంటుందని అది కల్తీ కోవాగాపేర్కొన్నారు. దీనితో పాటు చేతిలో నలపడం ద్వారా అసలైన కోవాచేతినివిదిచిపెడుతుంది. నకిలీ కోవా అయితే చేతిని అంటి పెట్టుకుని ఉంటుంది.

**నకిలీ తేనె...**

ఈ రోజుల్లో తేనె పేరుతో ప్రజలు తీవ్రంగా మోసపోతున్నారు. ముఖ్యంగా పుట్టతేనే అంటూ గిరిజన ఏ జేన్సీ ప్రాంతాలలో తేనెలో బెల్లం కలిపి ఆమీస్తున్నట్లు తెలుస్తోంది. అసలు తేనె నకిలీధా అసలైన తేనెను గుర్తించడం అవసరం. ఒక గ్లాసు నీళ్ళలో ఒక చంచా తేనె కలపండి మీరు వేసిన తేనె నీటిలో అలాగే ఉండి పోతే అది స్వాచమైన తేనె అని అటు ఇటు కదులుతూ నీటిలో కరిగి పోయే తేనెను నకిలీ తేనెగా గుర్తించారు. ఆ రకంగా మీరు తీసుకునే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండకుంటే మీరు అనారోగ్యం పాలు కావడం ఖాయం. కల్తీ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

## పదవ తరగతిలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ







**తెనాలి, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 77% విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారని ఎంఈఓ డాక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని దొడ్డపినేని ఇందిర గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని ఉన్నిసు జాహెూ 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని ఆయన తెలియజేశారు. ఇంచార్జ్ హెచ్ఎం నాగమ్మ ఆధ్వర్యంలో 550 మరియు500 పైన మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఎంఇఓతో పాటుగా అధ్యాపకులు ఘనంగా అభినందించారు. అదేవిధంగా గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 85% పైగా ఉత్తీర్ణులయ్యారని ఇంచార్జ్ హెచ్ఎం నాగమ్మ తెలియజేశారు. పట్నంలో ద్వితీయ స్థానంలో ఎన్ ఎస్ ఎస్ ఎం హెచ్ హై స్కూల్ విద్యార్థిని లక్ష్మీ మాధురి, ఎస్కే ఫరీద్ 600 మార్కులు గాను 583 ర్థులు 578 మార్కులు సాధించారని ఇంకా పనులు చేతన విద్యార్థులు అత్యుత్తమ మార్కుల సాధించారని ఎన్ ఎస్ ఎస్ ఎం హెచ్ హై స్కూల్ హెచ్ఎం తెలిపారు ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థిని విద్యార్థులను స్కూల్ హెడ్మాస్టర్లు ఘనంగా సత్కరించారు.

## 10 పరీరిక్షా ఫలితాలలో 4వ స్థానంలో గుంటూరు జిల్లా

(మొదటి పేజీ తరువాయి)

సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత లేకుండా చేశారని అందువలన గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 16వ స్థానంలో వున్న గుంటూరు జిల్లా 4వ స్థానానికి రావడం, ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ మార్కులతో పాటు ఉత్తమ ఫలితాలు రావడం జిల్లా విద్యాశాఖాధికారి వారి కృషికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖాధికారి, జి.ఏసు రత్నం, మండల విద్యాశాఖాధికారులు, అబ్దుల్ అలీం, విజయ భాస్కర్, అబ్దూల్ ఖుద్దుస్, పి.జాకబ్, ఆర్.సురవు ప్రధానోపాధ్యాయులు యం.డి.ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ అభివృద్ధి ఆపటం ఎవరితరం కాదు

**బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు**




**గుంటూరు మేజర్ న్యూస్ :** కాశ్మీర్లో మంగళవారం అమాయక ప్రజల పైన జరిగినటువంటి అమానుషమైన దాడికి నిరసనగా స్టానిక లాడ్జి సెంటర్ నుంచి శంకర్ విలాస్ వరకు కొవ్వొతుల ర్యాలీని భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించి వారి ఆత్మకు శాంతి జరగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ జరిగిన ఘటన చూసి హృదయం కలచి వేసిందని ఆ గాయాల బారిన పడ్డ ఆ వీడియో చూస్తుంటే మనసు కలచివేసిందని ఈఘటనలో వివిధ రాష్ట్రాల వారే కాకుండా మన రాష్ట్రానికి చెందిన వైజాగ్ వాసులు కూడా వున్నారని ఏది ఏమైనా ఇలా జరగటం చాలా భాదాకరమైన విషయమని అన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ సరిహద్దు ప్రాయోజిత ఉగ్రవాదులు పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిపిన క్రూరమైన, పిరికితనంతో కూడిన దాడిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జమ్ము కాశ్మీర్ అభివృద్ధి ధ్యేయంగా యావత్ భారతదేశం పని చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, చరక కుమార్ గౌడ్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, నేరళ్ళ మాధవరావు, మంత్రి సుగుణ, ఏలూరి లక్ష్మి, మేరీ సరోజినీ, బొల్లాప్రగడ శ్రీదేవి, వాణి వెంకట్, కోలా రేణుకాదేవి, గాయత్రి, రాజేష్ నాయుడు, దార అంబేద్కర్, దర్శనపు శ్రీనివాస్, కంతేటి బ్రమ్మయ్య, బజరంగ్ రామకృష్ణ,, దుర్గా ప్రసాద్, రామచంద్రరావు, తూనుగుంట్ల రాజేష్, మల్లాల లక్ష్మణ్, కామేపల్లి వెంకటేశ్వర్లు, మోతే శేషగిరి, పోతురాజు వెంకటేశ్వర్లు, తానుచింతల అనిల్, సాధు రామకృష్ణ, షేక్ బిలాల్, శ్రీను నాయక్, పద్మనాభం, రాజా అజయ్ కృష్ణ, షేక్ సాంబశివరావు, సురేష్ జైన్, కృష్ణ చైతన్య, పేరుమళ్ల పద్మనాభం, వక్కలగడ్డ తిరుమలరావు సాంబమూర్తి, నాగసాయి, కారం శెట్టి రమేష్, చంద్రశేఖర్, తాడువాయి రామకృష్ణ, సాంబయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 25 ,26 తేదీలలో ఎస్ హెచ్ ఓ లో "ఉచిత బిపి పరీక్ష శిబిరం"

**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు "చెక్ బిపి-స్టాప్ స్ట్రోక్ " నినాదం పై ప్రజల్లో శాస్త్రీయ చైతన్యమే లక్ష్యంగా ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ,జాతీయ అధ్యక్షురాలు,ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి. విజయ ఇచ్చిన పిలుపుమేరకు ఏప్రిల్ 25, 26 తేదీలు శుక్ర, శనివారంలలో ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్. హెచ్. ఓ. సమావేశ మందిరంలో "ఉచితబీపీ పరీక్షా శిబిరం" నిర్వహిస్తున్నట్లు, ఎస్. హెచ్. ఓ .హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ టి . సేవ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైలెంట్ కిల్లర్ గా పేర్కొనే అధిక రక్తపోటు కారణంగా సంభవిస్తున్న పక్షవాతం నిరోధమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సదుపాయమును ప్రజలు ఉపయోగించుకోవాలని డాక్టర్ టి. సేవ కుమార్ ఆ ప్రకటనలో కోరారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ పాత గుంటూరు, మారుతి నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి పనులను తనిఖీ చేసి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అభివృద్ధి పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది రికార్డ్ చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పనులను ప్రతి రోజు పరిశీలించాలని, నిర్మాణాలలో నాణ్యతా లోపం గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నామని, సదరు పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామ న్నారు. ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని, డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని ప్రజారోగ్యాదికారులను ఆదేశించారు. అంతేకాక నగరంలో మెరుగైన పారిశుధ్యం కోసం డివిజన్ల పునర్విభజన చేశామని, పారిశుధ్య పనుల నిర్వహణకు అవసరమైన వాహనాలు, పుష్ కాట్స్, బిన్లు అందించినందున, శానిటరీ ఇన్స్పెక్టర్లు క్రమ పద్దతిలో పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైన్లను ప్రతి రోజు శుభ్రం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలలో గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో ఏఈ పిడుగురాళ్ళ వెంకటేశ్వర రావు, యస్.యస్ అయూబ్ ఖాన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెద్దవరంలో ప్రపంచ పుస్తక దినోత్సవం కార్యక్రమం



నూజెండ్ల మేజర్ న్యూస్ :- మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పాఠశాల గ్రంధాలయం లోని పుస్తకాలను ప్రదర్శించారు. పుస్తకాలు చదివించారు. మహనీయుల చిత్రపటాలు ప్రదర్శించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మహనీయులకు పుస్తక పఠనం పట్ల ఉన్న శ్రద్ధను తెలియజేస్తూ చనిపోతూ కూడా పుస్తకం చదివే అవకాశం ఇవ్వమని చివరి కోరికగా కోరిన భగత్ సింగ్ గురించి ప్రస్తావించారు. పుస్తకాలు మంచి మిత్రులతో సమానం అన్నారు. పుస్తక పఠనం వల్ల పదజాలం అభివృద్ధి చెందుతుందని, జ్ఞాపక శక్తి పెరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. వేసవి సెలవుల్లో ఎక్కువ పుస్తకాలు చదవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలు ఎక్కువ పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలి అని హాజరైన తల్లిదండ్రులను కోరారు. రేపటినుండి జూన్ 11 వరకు పాఠశాలకు వేసవి సెలవులు అని విద్యార్థులకు తెలియజేశారు. పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చిన్న ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడినీ ఖండించిన సత్తెనపల్లి న్యాయవాదులు

సత్తెనపల్లి మేజర్ న్యూస్: కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని సత్తెనపల్లి న్యాయవాదులు ముక్తకంఠంతో ఖండించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో, తాలుకా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద న్యాయవాదులు అందరు సమావేశం అయ్యారు. నిన్న అసువులు బాసిన పౌరుల యొక్క ఆత్మకు శాంతి కలగాలి మౌనం పాటించారు. అనంతరం న్యాయవాదులు భారత్ మాతా కు జై అని మరియు ఖండించండి కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని అని, నశించాలి ఉగ్రవాదం అని నినాదాలు చేశారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అని అన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఉగ్రవాదులు కాశ్మీర్ విహార యాత్రకు వెళ్లిన పౌరులను టార్గెట్ చేసి, అంతేకాక వారిని వారి యొక్క మతం అడిగి మరి హిందువులను అతి హేయంగా చంపివేశారు అని అన్నారు. ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి అని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో సహా పెకలించి వేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులు దోమలు







ఈపూరు మేజర్ న్యూస్:- దోమలను నివారించేందుకు జాగ్రత్తలు తీసుకో వాలని పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ అన్నారు. ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన ఈపూరు ఎస్సీ ఎస్టీ బీసీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు దోమల ద్వారా వ్యాపించే కీటక జనిత వ్యాధులను నివారించే మాలా తియాన్ 25% మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రథమ శుత్రువు దోమలని,దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల బారీన పడకుండా జాగ్రత్తలు పాటించాలని అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ సుబ్బారావు హెల్త్ సూపర్వైజర్ బాలస్వామి హెల్త్ అసిస్టెంట్ కే వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్య జ్యోతి ప్లే కిడ్స్ స్కూల్ ప్రారంభం



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

చిన్నారులకు బాల్యం నుంచే విద్యాపరమైన పునాది గట్టిగా ఉండాలని అప్పుడే పైతరగతులలో బాగా రాణించటానికి అవకాశం ఉంటుందని దివ్య జ్యోతి ప్లే స్కూల్ డైరెక్టర్ లు బి లక్ష్మయ్య కె శ్రీనివాస్ లు పేర్కొన్నారు. విద్యానగర్ నాలుగో లైను శ్యామల నిలయంలో నూతనంగా ప్రారంభించిన దివ్య జ్యోతి ప్లే స్కూల్ కిడ్స్ క్యాంపస్ ప్రారంభ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో స్కూల్ డైరెక్టర్లు మాట్లాడారు. స్కూలు నిర్వహణలో అపార అనుభవం ఉన్న స్కూల్ డైరెక్టర్ల పర్యవేక్షణలో పాఠశాల నిర్వహిస్తున్నామన్నారు. డే కేర్, నర్సరీ, ఎల్ కే జి, యూ కే జీ ల కు సంబంధించి ప్రవేశాలు జరుగుతున్నాయని, బాలల పట్ల వ్యక్తిగత శ్రద్ధ, ఆధునిక తరగతి గదులు, పిల్లల ఆరోగ్యం అప్రమత్తత, మంచి వాతావరణం, అదనపు కరకులర్ యాక్టివిటీస్, కో కర్యులర్ యాక్టివిటీస్, స్నేహపూర్వక సిబ్బంది సేవలు, తదితర అంశాలు పాఠశాల ప్రత్యేకతని తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆసక్తి గల తల్లిదండ్రులు స్కూల్ కార్యాలయంలో సంప్రదించాలని డైరెక్టర్లు కోరారు. మరిన్ని వివరాల కొరకు కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

# 2025 -10 ఫలితాల్లో జైన్ హై స్కూల్ విద్యార్థుల విజయభేరి

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

2024 25 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో జైన్ హై స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించి గుంటూరు నగరంలో మరోసారి సత్తా చాటారని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం వెలువడిన 10 ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన సందర్భంగా జైన్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ మున్ను మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులు గుంటూరు వెంకట కావ్య 574, మొహమ్మద్ జొహర నుసరత్ 574, షేక్ షాపియా ముస్కాన్ 571, షేక్ ఫైజాన్ 571 కుర్ర నాగ వెంకట జస్వంత్ 568 గూడె శ్రీజ 565, షేక్ సోహెల్ 557 ఇంకా అత్యధిక సంఖ్యలో 500కు పైగా మార్పులు విజయం సాధించి తమ ప్రతిభను చాటారని అన్నారు. 97 శాతానికి పైగా మార్కులు సాధించి ఆల్టైమ్ రికార్డును సృష్టించారని మొహమ్మద్ మున్ను హర్షం వ్యక్తం చేశారు. అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి గుంటూరు నగరానికి తలమానికంగా నిలిచామని చెప్పారు. రానున్న కాలంలో మరిన్ని అద్భుత ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్త కొత్త ఆలోచనలు... సరికొత్త ఆవిష్కరణలు

## - ఎస్ఆర్ఎంలో ఆకట్టుకున్న ఈసీఈ ఓపెన్ హౌస్ - సృజనాత్మక ప్రాజెక్టులతో పోటీపడ్డ విద్యార్థులు





**మంగళగిరి మేజర్ న్యూస్:**

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అబ్దుల్ కలామ్ ఆడిటోరియంలో ఓపెన్ హౌస్ డే'ను నిర్వహించారు. యూనివర్సిటీకి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, ఫ్యాకల్టీలు తమ ప్రాజెక్టులతో హౌస్‌లో పాల్గొన్నారు. విద్యార్థుల నుంచి 150 పైగా పరిశోధక ప్రాజెక్టులు, ఫ్యాకల్టీల నుంచి మూడు నూతన అంకుర ప్రాజెక్టులు పోటీ పడ్డాయి. యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్ సతీష్ కుమార్ ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల్లో నూతన సృజనలకు ప్రాణం పోయడమే కాకుండా కొత్త కొత్త ఆవిష్కరణలకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రొఫెసర్ సతీష్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రొఫెసర్లు ఏర్పాటు చేసిన టెక్నాలజీ ప్రాజెక్టుల దగ్గరకు వెళ్లి వివరాలను తెలుసుకున్నారు. వీ ఎల్ ఎస్ ఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్, బయోమెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సెక్టార్ల నుంచి విద్యార్థులు నూతన ప్రాజెక్టులు తయారు చేసి వాటి వివరాలను వెల్లడించారు. ప్రధానంగా డ్రోన్, సెన్సార్, సోలార్ పవర్ టెక్నాలజీలతో రూపొందించిన పలు ప్రాజెక్తులువిశేషంగా ఆకట్టుకున్నాయి. నూతన ప్రాజెక్టులతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టిన విద్యార్థులు పూజారి శ్రీసాయి మణికంఠ, అజిత్ కుమార్ (అటానమస్ డ్రోన్ డెలివరీ సిస్టమ్), సేడ్ జాబ్ గెలేజా (రోబోటిక్స్ అండ్ బయోనిక్స్), జల్లేపల్లి భనేష్ కుమార్ షేక్ సాయితే జమీన్, పొండల వెంకట రమణమూర్తిలతో పాటు పలువురు ఎంటెక్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరువురు పారిశ్రామిక రంగ నిపుణులతో పాటు రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, డీన్ సీవీ టామి, ఈసీఈ హెడ్ డాక్టర్ కేపి సునీత, డైరెక్టర్ అనూప్ సూర్యవంకి ప్రొఫెసర్లు వడ్డి రమేష్, సుజిత్ కల్లూరి, డాక్టర్ ప్రద్యుత్, డాక్తర్ శివశంకర్. తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో కార్డాన్ సెర్చ్





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

పట్టణంలోని రంగా కాలనీలో బుధవారం పోలీసులు కార్డాన్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు మాట్లాడుతూ పల్నాడు ఎస్పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రంగా కాలనీలో వివిధ రకాల కులాలకు చెందినవారు ఉన్నారు. చెడు వ్యసనాలకు బానిస అయిన వాళ్ళు, గంజాయి వాడకం ఎక్కువని, గొడవలు ఎక్కువగా జరుగుతూ ఉండటం వల్ల ఈ ప్రాంతాన్ని సెలెక్ట్ చేసుకున్నమన్నారు. ఈ సెర్చ్ లో 30 సరైన ధ్రువ పత్రాలు లేని ఆయా రకముల ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నమన్నారు. ఎటువంటి ఆయుధాలు దొరకలేదన్నారు. కొందరి అనుమానితుల్ని, రౌడీ షెటర్లను తనిఖీలు చేశాము. ఈ సెర్చ్ లో పట్టణ,రూరల్ సీఐలు ఎన్ నాగమల్లేశ్వరరావు, ఎం.వి సుబ్బారావు, సర్కిల్ సీఐ కిరణ్, అచ్చంపేట పోలూరు శ్రీనివాసరావు, పెదకూరపాడు సిఐ సురేష్ మరో 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ , డైమండ్స్

గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:

బాధ్య తాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ , డైమండ్స్, అక్షయతృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండగ ఆఫర్లను సగర్వంగా ప్రకటంచింది. ఈ శుభ సందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడానికి విలువ నమ్మకం మరియు శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్, తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపందించిన డీల్స్ అందిస్తుంది.అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25% వరకు తగ్గింపు ప్రీసియస్ స్టోన్స్ అండ్ ఆన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25% తగ్గింపు వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపు అందిస్తుంది. మలబార్ గోల్ , డైమండ్స్ (షరతులు వర్తిస్తాయి). ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినీయోగదారులు పెట్టటబడి పెట్టడానికి ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయి. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరంత లాభదాయకంగా మార్చడానికి అడ్వాన్స్ బుకింగ్‌తో ఉచితంగా వెండి నాణ్యాన్ని అందిస్తుంది.మలబార్ గోల్డ్ , డైమండ్స్ . విన్నుయోగదారులు




తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10% చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చు. బంగారం ధరల పెరుగుదల నుండి రక్షణ పొందవచ్చు.బంగారం బుక్ చేసిన రోజు మార్కెట్ ధర లేదా ఆభరణాలు తీసుకునే రోజు మార్కెట్ ధర ఈ రెండిటిలో ఏది తక్కువైతే దానిని తుది దరగా నిర్ణయిస్తారు తద్వారా కష్టమర్లకు సాధ్యమైనంత ఉత్తమ విలువ అందించబడుతుంది.ఈ కార్యక్రమంలో గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ స్టోర్ హెడ్ నదీర్.. మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్.. కస్టమర్లు పాల్గొన్నారు..



రొంపిచర్ల మండలం రొంపిచర్ల గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులు గోపు రామారావు శ్రీమతి గోపు భారతి ల కుమారుడు ప్రసన్న కుమార్, సుష్మ లో వివాహానికి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ - నరసరావుపేట మేజర్ న్యూస్

# పర్యాటకుల పై కాల్పులు అత్యంత హేయమైన చర్య

## బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని నరసరావు పేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు.దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయ పరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం,శాంతి,కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తి పై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు.నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు.అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు,వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.



## ఆక్స్ ఫర్డ్ ఉత్తీర్ణత విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డా. చదలవాడ





**నరసరావుపేట మేజర్ న్యూస్:**

సివిల్స్ లో ఐ ర్ స్ కు ఎంపిక అయినా అంబటి యామిని సత్కరించిన ఎమ్మెల్యే డా"చదలవాడ.నరసరావుపేట పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ విట్ కళాశాల ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు బుధవారం నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు ఆల్ ఇండియా 26 వ ర్యాంక్ 146,463,963, అదేవిదంగా స్టేట్ 2వ స్థానం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు అనంతరం సివిల్స్ లో IRS కు ఎంపిక అయినా అంబటి యామిని సత్కరించిన నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు అయన మాట్లాడుతూ నరసరావుపేటలో ఎడ్యుకేషన్ హాబ్ గా ఎంతో మంది విద్యార్థులను ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్స్ గా తయారవుతున్నారని కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధన్యత ఇస్తుందని విద్యశాఖ మంత్రి విద్య వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తెస్తున్నారని నారా లోకేష్ కు ధన్యవాదలు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వచ్చే విద్య సంవత్సరంలో తల్లికి వందనం కార్యక్రమం అమలు చేయబోతున్నారాని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.చదలవాడను కలిసిన అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ కమిటీ సభ్యులు



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట నియోజకవర్గం పట్టణంలోని గడియారస్తంభం వద్ద గాల అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ కమిటీ సభ్యులు ఏర్పాటు అయినా సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను సత్కరించారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆగిపోయిన అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పునప్రారంభం చేయుటకు నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు గారు ఎంతో కృషి చేస్తున్నారని 72 కుటుంబాలకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయితే వారి కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని ముస్లిం సోదరులంత రుణపడి ఉంటామని తెలిపారు ఎమ్మెల్యే డా"చదలవాడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పటైనా నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు చేపడుతుందని ముఖ్యంగా నరసరావుపేటలో ముస్లిలకు వెన్నుముక అయినా అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ స్వర్గీయ కోడెల శివప్రసాద్ రావు బీజం వేశారని 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఆ పనులు జరగకుండా ఆగిపోయాయని నియోజకవర్గం నా గెలుపు కోసం ముస్లిం సోదరులు ఎంతో కృషి చేసారని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు నిర్మాణ కమిటీ సభ్యులు మస్తాన్ షరీఫ్ మదీనా రసూల్ హాజీ కరీముల్లా స్ న్ స్ బుజ్జి కరీముల్లా ఖాసీం పీరా జనసేన నుండి నాగుల్ మీరా కమిటీ సభ్యులుగా అమోదించారు కమిటీ సభ్యులకను ఎమ్మెల్యే అభినదించారుబి

## చౌత్రాలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

### ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసిం

**గుంటూరు మేజర్ న్యూస్ :**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గుంటూరు చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసిం అన్నారు. అత్యధిక మార్కులు 573 సాధించిన విద్యార్థిని నాగ సాయి రోషినిను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసీం మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలలో 13 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించటంతోపాటు కొన్ని సబ్జెక్టులలో విద్యార్థులు నూటికి నూరు శాతం మార్కులు సాధించారని, విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషితో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. మొత్తం విద్యార్థులలో 80 శాతం మంది ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 92 శాతం మంది



ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించిన పట్ల స్థానిక శాసనసభ్యులు ఎం.డి. నసీర్ అహ్మద్, జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పోలేరమ్మ దేవాలయ వార్షికోత్సవం

**తెనాలి, మేజర్ న్యూస్**



వైకుంఠపురం సమీపంలోనున్న శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి దేవాలయము 27వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చీర సారే సమర్పించి భాజా భజంత్రీలతో అమ్మవారు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాధ వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వీరయ్య. గుంటి వెంకట్ దంపతులు. కౌన్సిలర్ త్రిమూర్తులు. జొన్నాదుల మహేష్. స్థానిక కౌన్సిలర్ అనిత. సత్యం. గురునాథం. పోలేరమ్మ తల్లి భక్త బృందం పాల్గొన్నారు

## ఎస్ ఎస్ సి 2024-25 ఫలితాలలో బాసర విద్యార్థుల ప్రభంజనం.

గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించిన ఎస్.ఎస్.సి-2024-25 ఫలితాలలో గుంటూరు బాసర కాప్ట్ స్కూల్ విద్యార్థిని- విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచారని బాసర విద్యాసంస్థల చైర్మన్ సాదినేని మురళీమోహన్ రావు గారు తెలిపారు.గుంటూరు బాసర కాన్సెప్ట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాసర విద్యాసంస్థల చైర్మన్ సాదినేని మురళీమోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దటంలో ప్రాధాన్యత ఇస్తామని, అత్యుత్తమ ర్యాంకులను సాధించేలా విద్యా బోధనలు నేర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. షేక్ సాధిక హాల్ టికెట్ నెంబర్ 2514100124-577/600 2, జి. త్రివేణి హాల్ టికెట్ నెంబర్ 2514107722-573/600 , బి. శృతి హాల్ టికెట్ నెంబర్ 2514103237-572/600 ??,బి. అనుష్క హాల్ టికెట్ నెంబర్ 2514106051-570/600,పరీక్షకు హాజరైన విద్యార్థులలో 50.0 శాతం మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులను సాధించి 84 నూటికి 99 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని, బాసర కాన్స్ స్కూల్ చైర్మన్ సాదినేని మురళీమోహన్ రావు తెలిపారు. ఇంతటి ఘన



విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపా ధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి బాసర విద్యాసంస్థల చైర్మన్ సాదినేని మురళీమోహన్ రావు,డైరెక్టర్ సాదినేని రాధా, కె.రాంబాబు , ప్రిన్సిపాల్స్ ఆర్. అఫ్రైట్రుమ్ బి.శ్రీలక్ష్మ,సిహెచ్. అప్పి రెడ్డి,తెలియజేసారు.

## పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నాగలక్ష్మి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



మంగళగిరి,మేజర్ న్యూస్: పదో తరగతి ఫలితాల్లో మంగళగిరి -తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెంలోని నాగలక్ష్మి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ బలుసుపాటి కృష్ణ తెలిపారు. బుధవారం ఆయన హైస్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. నాగలక్ష్మి హైస్కూల్ లో ఈ ఏడాది మొత్తం 58మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 53మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. తమ హైస్కూల్ విద్యార్థిని జె. యశ్విత 600 మార్కులకుగాను 583మార్కులు, డి.ఉమాదేవి 600 మార్కులకు గాను 570 మార్కులను, ఇ.హనిరెడ్డి 600గాను 567మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. 18 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో అత్యున్నత ప్రమాణాలతో నెలకొల్పిన తమ విద్యాసంస్థకు చెందిన పదో తరగతి విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఘన విజయం సాధించడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు.





## కార్యకర్తలను సంక్షేమం కోసం పాటుపడే పార్టీ ఒక్క టీడీపీ పార్టీ మాత్రమే ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన కల్లం పద్మ కొన్ని రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో అకాల మరణం చెందారు టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకుని ఉన్న కార్యకర్తగా ప్రమాద భీమా 5 లక్షలు ఇచ్చి పార్టీ ఆదుకుంది ఈ సందర్బంగా నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కల్లం పద్మ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు వారికి అండగా ఉంటానని ధైర్యాన్ని ఇచ్చారు పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ ఒక్క టీడీపీ పార్టీ మాత్రమేనాని నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల పెద్దగా అందరిని ఆదుకుంటున్నారాని వారికి అందరు రుణపడి ఉండాలని కోరారు ప్రమాద భీమా అందే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యేను గ్రామస్తులు ధన్యవాదలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి






పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:

రాత్రి వేళ విస్తృతంగా వాహనాలు తనిఖీలు పల్నాడు జిల్లాలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళ ప్రధాన రహదారులపై పోలీసు అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వారి స్టేషన్ పరిధిలో విస్తృతంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఖాళీ ప్రదేశాలు శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు,దాడులు నిర్వహించి 132 కేసులు నమోదు చేసారు. సాయంత్రం వేళ వాహన తనిఖీలు చేపట్టి పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారుల పై కేసులు నమోదు చేసారు.

పల్లె నిద్ర కార్యక్రమం: పల్నాడు జిల్లాలోని నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వరవకట్ట నందు, ఈపూరు మండలం బొగ్గరం గ్రామం నందు, అచ్చంపేట నందు పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామం నందు, దుర్గి మండలం ఆత్మకూరు గ్రామం నందు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

కార్డన్ సెర్చ్

సత్తెనపల్లి పట్టణ పరిధి లోని రంగా కాలనీ నందు కార్డన్ సెర్చ్.పల్నాడు జిల్లా నందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు సత్తెనపల్లి డిఎస్పి హనుమంతరావు సుమారు 100 మంది అధికారులు మరియు సిబ్బందితో కలిసి సత్తెనపల్లి టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని రంగా కాలనీ పరిసర ప్రాంతాలలో ఈ రోజు ఉదయం 06.00 గంటల నుండి 08.00 కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సత్తెనపల్లి డిఎస్పి శ్రీ హనుమంతరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, గంజాయి, ఇతర మత్తు పధార్ధాల విక్రయాలు మరియు వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి సమయాలలో చిన్న చిన్న సంఘటనలు పెద్ద సంఘటనలుగా ప్రజల్లో వ్యాప్తి చెందుతుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్‌సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగ్తుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇఎస్పీ ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించ్డంతో పాటు అన్ని ప్రాంతాల్లో తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ జరుగుతుంది. నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నకిరేకల్లు మరియు రాజుపాలెం పోలీసు స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి. పెండింగ్ కేసులను తగ్గించాలని, దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీ పై దృష్టి సారించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువ కావాలి.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బంది పనితీరును,మొత్తం రికార్డులను ఫ్ ఐ ర్ ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సంధర్భంగా యస్.పి నకిరేకల్లు మరియు రాజుపాలెం ఎస్సై లకు పలు సూచనలు చేశారు.రిసెప్షన్ నందు హాజరుగా ఉన్న మహిళా కానిస్టేబుల్ తో ఎస్.పి ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు రిసెప్షన్ కానిస్టేబుల్ వారితో మెలగవలసిన విధానము మరియు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసినప్పుడు వారికి అందజేయవలసిన రసీదు గురించి సూచనలు చేసినారు.విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా పరిశీలించారు.దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, తగిన సూచనలు సలహాలను చేశారు.విచారణ దశలో ఉన్న పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ కు గల కారణాలు తెలుసుకుని, వాటి విచారణ వేగవంతం చేయడానికి పలు సూచనలు చేసారు. రౌడీషీటర్ లపై నిరంతర ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ కేసుల సిడి ఫైల్స్ ను, ఇతర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. పెండింగ్ లో ఉన్న కేసులను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తిచేయాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.



రెండు పోలీస్ స్టేషన్ ల పరిధిలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, సమస్యలు ఉండే ప్రదేశాలను గుర్తించి బీట్లను పెంచి గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక, గంజాయి మొదలైన నిషేధిత పదార్ధాల అక్రమ రవాణా, నిల్వలపై దృష్టి సారించాలని సూచించారు.గ్రామ/వార్డు సచివాలయాల పోలీసుల సహకారంతో మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడంపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలని తెలిపారు.అంతేకాకుండా సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, ఫోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా ఆదేశించినారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క యోగక్షేమాల విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నకరికల్లు ఎస్సై చల్లా సురేష్ బాబు , రాజుపాలెం ఎస్సై కె.వేణు గోపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపు




నరసరావుపేట మేజర్ న్యూస్:

పల్నాడుజిల్లా ఏఐటీయూసీ సమితి సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో అరండల్ పేట జిల్లా అధ్యక్షులు. కెమెరా వెంకట్రావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బలవంతంగా అమలు జరిపే ప్రయత్నం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను పల్నాడు జిల్లాలో జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గంలోకి, ప్రజల్లోకి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి పల్నాడు జిల్లాలో వేలాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొంటూ, పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చే విధంగా పల్నాడు జిల్లా ఎఐటియుసి నాయకత్వం బాధ్యత వహించాలని వారు కోరారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదాన్ని కాంక్షిస్తూ ఈనెల 25వ తేదీన విజయవాడలో జరగబోతున్నటువంటి రాష్ట్రవ్యాప్త కార్మిక సదస్సు ను జయప్రదం చేయాలని, సదస్సు నిర్ణయాల మేరకు సమ్మె విజయవంతంలో భాగస్వామ్యం అవుదామని వారు పిలుపునిచ్చారు. ఏ ఐ టి యుసి సీనియర్ జిల్లా నాయకులు ఏ మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 139వ మే డే దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని ఆయన అన్నారు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కనీస వేతనం 35,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా మే 5వ తేదీన ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడంలో భాగంగా పల్నాడు జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని పల్నాడు జిల్లాలోని యావత్ కార్మికవర్గం ఆ ధర్నాలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ శాంతి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు భూదాల శ్రీనివాసరావు ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ సిహెచ్ సత్యనారాయణ రాజు బాబురావుకాసా సాంబయ్య భాష ప్రసన్న కుమార్ జక్రం కంబాల శ్రీనివాసరావు నాగేశ్వరావు మోహన్ రెడ్డి సాంసంగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మలేరియా దినోత్సవం పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



తెనాలి, మేజర్ న్యూస్

తెనాలి పట్టణంలోని రావి రవీంద్ర నాథ్ నగర్ లోనున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ వసతి గృహ బాలికల పాఠశాలయందు జిల్లా మలేరియా అది.కారి తలాటం మురళీకృష్ణ సుబ్బరా యణం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఏప్రిల్ 25వ తేదీన జరగనున్న "ప్రపంచ మలేరియాదినోత్సవం" పై వ్యాసరచన పోటీలు మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి హారిక, రెండవ బహుమతి శ్రావణి, మూడో బహుమతి లక్ష్మీ ప్రసన్న,కైవసం చేసుకొనగా చిత్రలేఖన పోటీలలో మొదటి బహుమతి దుర్గాభవాని, రెండవ బహుమతి స్వాతి , మూడవ బహుమతి కావ్యశ్రీ , కైవసం చేసుకొనినారు. వారికి జిల్లా మలేరియా అధికారి బహుమతుల ప్రధానం చేశారు. వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థినికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 నాటికి మలేరియా కేసులసంఖ్య జీరో కి రావాలని 2030 నాటికి మలేరియా రహిత భారతదేశం సాధించాలని ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించిందని ప్రజలు దీనిపై పూర్తిగా అవగాహన కలిగించుట ద్వారానే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నీటి నిల్వలు లేకుండా చూచుకొనవలెనని కోరారు. ఈ కార్యక్రమానికి వసతి గృహ ప్రిన్సిపాల్ బండి విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, వసతి గృహ ఉపాధ్యాయినిలు బి.నాగమణి, టీవీఎస్ నాగలక్ష్మి, తెనాలి ఇన్చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, పట్టణసబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, సూధశివ గణేష్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా సూపర్వైజర్స్ దీపాలశ్రీనివాసరావు బండారుమల్లేశ్వరరావు, దాసరి శివనాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో తాడేపల్లి జెడ్పీ విద్యార్థుల ప్రతిభ






**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** టెన్త్ పరీక్షా ఫలితాల్లో తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మొత్తం 197మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 150 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 600మార్కులకు గానూ 500 కు పైగా మార్కులు 26 మంది సాధించారు. తమ హైస్కూల్ కు చెందిన డోగిపర్తి నవ్య శ్రీ 571 మార్కులు, ఎ సాయి భార్గవి 568 మార్కులు, త్వరిత 566మార్కులు, ఎ రోహిత్ 565 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగవ స్థానాలు సాధించినట్లు హెచ్ ఎం బి తాతిరెడ్డి తెలిపారు. తాడేపల్లి మండల స్థాయిలో గరిష్ట ఉత్తీర్ణతా శాతం, గరిష్ట మార్కులు సాధించినందుకు విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను హెచ్ ఎం తాతిరెడ్డి అభినందించారు.

## హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు 70 వ జన్మదిన వేడుకలు



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్, ప్రముఖ న్యాయవాది శ్రీ జూపూడి రంగరాజు జన్మదిన వేడుకలు కళాశాలలో ఘనంగా జరిగినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమక్షంలో వారు ఏర్పాటు చేసిన కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి సేవ చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి తమ ధన్యవాదాలు తెలియచేశారు. భవిష్యత్తులో తమ కళాశాలను కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు మేనేజ్ మెంట్ కమిటీ సహకారంతో కళాశాలను స్వయం ప్రతిపత్త (అటానమస్) విద్యాసంస్థ గాను, నూతనంగా హెూమియో కళాశాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 1975వ సంవత్సరంలో ఎమర్జెన్సీ సమయంలో తాము పడిన కష్టాలను, 1998 వ సంవత్సరం లో అప్పటి ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారు తమను కేంద్రప్రభుత్వ స్థాయి రాజకీయాలలో చేరమని ఆహ్వానించినప్పుడు తమ తల్లిదండ్రులు అంగీకరించలేదని, న్యాయవాద వృత్తిలో కొనసాగమని చెప్పారని అన్నారు. భవిష్యత్తులో తను జాతీయస్థాయిలో సమాజసేవ చేయాలని కోరుకుంటున్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు చైర్మన్ గారికి తమ శుభాకాంక్షలు తెలియ చేస్తూ భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.

# 2025 పది ఫలితాలలో సత్తా చాటిన గీతాంజలి విద్యార్థులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** స్థానిక గీతాంజలి స్కూల్ విద్యార్థులు 2024-2025 పదవ తరగతి ఫలితాలలో 595 టౌన్ టాప్ మార్కులతో సత్తా చాటారు. 600 మార్కులకు గాను 595 మార్కులతో టౌన్ టాప్ గా బి. నిఖిల్ గణేష్ రెడ్డి నిలవగా, వై.కీర్తి 594,జి. జస్విని మరియు పి. గణేష్ లు 593,వి. సాయి వర్షిత మరియు జి. పల్లవి లు 592,షేక్ హఫ్సర్ 591,వి. భవ్యశ్రీ, ఎన్. స్నేహితశ్రీ మరియు ఎస్. యశ్వంత్ రెడ్డి లు 590 వంటి మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో వినుకొండ ప్రతిభను చాటినట్లు



పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి టి. కృష్ణవేణి తెలిపారు. 590 కి పైగా మార్కులు మొత్తం 10 మంది విద్యార్థులు సాధించి రికార్డును నమోదు చేయడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం సత్కరించించారు. ఈ అభినందన కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ వై. శేషగిరిరావు, కరస్పాండంట్ వై. లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయికృష్ణ మల్టీస్పెషాల్టీ హాస్పిటల్స్ ఉచిత అవగాహన సదస్సు, వైద్య శిబిరం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పెన్షనర్స్ సీనియర్ సిటిజన్స్ కు అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం సాయికృష్ణ మల్టీస్పెషాల్టీ హాస్పిటల్స్ వైద్యులు బుధవారం నిర్వహించారు.గవర్నమెంట్ పెన్షనర్స్ కార్యాలయాన్ని స్థాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులైన డాక్టర్ సింగరాజు విద్య ఎండి జనరల్ మెడిసిన్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ ఎండి పల్మనాలజీ ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు క్రిటికల్ ఎలర్జీ అండ్ స్లీప్ మెడిసిన్ వారు దర్శించి పెన్షనర్స్ కు ఆరోగ్య పరీక్షలు చేసి సలహాలు ఇచ్చారు . పెన్షనర్స్కు ప్రిఫరెన్స్ ఇస్తామని వారు వైద్య సేవలను వినియోగించుకోవచ్చని తెలియజేశారు తమ వద్దకు వచ్చేటప్పుడు సంబంధిత రికార్డులను తీసుకొని రావలసినదిగా తెలియజేశారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 50 మంది పెన్షనర్స్ హాజరై అందరూ వైద్య పరీక్షలను చేయించుకున్నారు పరీక్షించి తగిన మందులను సూచించారు బిపి షుగర్ థైరాయిడ్ ,విష జ్వరాలు,మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ, పాముకాటు, పురుగుమందు కేసులు లివర్ సంబంధించిన వ్యాధులు, ఆయాసం, నెమ్ము, ఉబ్బసం, దగ్గు, కాళ్ళవాపులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మరియు జనరల్ వ్యాధులకు చికిత్స చేయబడుతుందని తెలియజేశారు. అత్యాధునిక వసతులతో కూడిన ఐసీయూ క్రిటికల్ కేర్, ల్యాబ్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. పోతులూరయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగించబడింది .


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032
"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.